క్లుప్తంగా

ప్రమాద బీమా చెక్కు అందజేత



రూ.2 లక్షల బీమా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: కొత్తచెరువు మండలం ఇండ్లవెంకటం పల్లికి చెందిన రైతు హనుమంతరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈయన తలమర్ల సొసైటీలో సభ్యుడిగా ఉండటంతో సొసైటీ ద్వారా రూ.2 లక్షల బీమా మంజూరైంది. శుక్రవారం పుట్టపర్తిలో మృతుడి భార్య లక్ష్మీదేవికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బీమా చెక్కు అందజేశారు. ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పోతిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, సీఈఓ ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్ప, మాధవరెడ్డి, రాశింపల్లి హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

రేపు ఎన్‌ఎంఎంఎస్ మోడల్ టెస్ట్



మోడల్ పేపర్ విడుదల చేస్తున్న ఎంఈఓ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని బీఎస్‌ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పేపర్, హాల్ టికెట్లను ఎంఈఓ గోపాల్‌నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. 90 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. మోడల్ పరీక్ష ఆదివారం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు మోడల్ పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఉమాపతి, జిల్లా టెస్ట్ బుక్ మానిటరింగ్ ఆఫీసర్ పావని, ప్రసన్నకుమారి, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ సభ్యుడు సుధాకర్ పాల్గొన్నారు.

మహిళలను వేధించొద్దు



మాట్లాడుతున్న ఆర్డీటీ ప్రతినిధులు

తాడిమర్రి: మహిళలను వేధించకూడదని ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలోని ఆర్డీటీ పాఠశాలలో శుక్రవారం ఏటీఎల్ రుక్మాంగద ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ గృహహింస నిర్మూలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ.. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో ఇంకా కొందరు యువకులు మద్యానికి, జూదానికి బానిసలై కట్టుకున్న భార్యలను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. మితిమీరిన వేధింపులు ఎదురైతే ఆర్డీటీ దృష్టికి తీసుకొస్తే సామరస్యంగా సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అలాగే హెల్ప్‌లైన్ నంబర్ 1098 సమాచారం ఇస్తే ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. మహిళా పోలీసు జ్యోతిర్మయి, సీఓలు వెంకటేష్, నాగరాజు, తిమ్మరాజు, శివాజీ, మంజు, కౌన్సిలర్ శోభారాణి పాల్గొన్నారు.

తలుపుల: మండల కేంద్రంలో ఆర్డీటీ పీడీ సరస్వతి ఆధ్వర్యంలో శుక్రవారం స్త్రీ హింసా నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీడీఎస్ సూపర్‌వైజర్ అలివేలమ్మ, ఎస్‌టీఎల్ వనజ, ఏటీఎల్ లక్ష్మన్న పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

నల్లచెరువు: మండల పరిధిలోని చిన్నయల్లంపల్లి సమీపంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పిన ఘటనలో కర్ణాటక రాష్ట్రం కొట్టంపల్లి చెందిన నాగముని తీవ్రంగా గాయపడ్డాడు. ఏఎస్ఐ షెక్షావలి తెలిపిన వివరాలు.. నాగముని చెండు మల్లెపూల మూటలతో ద్విచక్ర వాహనంలో కదిరి వైపునకు వెళ్తుండగా చిన్నయల్లంపల్లి వద్ద రోడ్డు దాటుతున్న విద్యార్థిని తప్పించబోయి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో గాయపడిన అతడ్ని 108లో కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రైతు ఆత్మహత్యపై విచారణ



వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని గౌకనపేటకు చెందిన రైతు కొవ్వూరి వెంకటరమణ (38) పంటల సాగుకు చేసిన అప్పులు తీర్చలేక గత సెప్టెంబరు 7వ తేదీన పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విషయమై కదిరి ఆర్డీఓ వంశీకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడీఏ సత్యనారాయణ శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు రైతు ఇంటికి చేరుకొని కుటుంబ పరిస్థితిపై ఆరా తీశారు. అలాగే అప్పుల వారిని పిలిపించి విచారణ చేశారు. దాదాపు మూడు సంవత్సరాలుగా పంటలు చేతికందక పోవడంతో చేసిన అప్పులు తీర్చే దారి లేక ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. జిల్లా కలెక్టరుకు నివేదిక సమర్పించి ఆదుకుంటామని అధికారులు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజులురెడ్డి, తహసీల్దార్ నరేంద్రకుమార్, రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఏఓ లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



ఎన్‌పీకుంట మండలం ఎదురుదోన సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరులో పార్టీ జెండా ఎగురవేసిన ఎంపీపీ బగ్గిరి త్రివేణి



ధర్మవరం పట్టణం 6వ వార్డులో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి



ఓడీచెరువు మండలం కొండకమర్ల సచివాలయం-1 పరిధిలో..



పుట్టపర్తి మండలం గంగిరెడ్డిపల్లి సచివాలయంలో పథకాల బోర్డు ఆవిష్కరణ

- ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పథకాలు వివరించాలి
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పిలుపు

ఎన్‌పీకుంట: ప్రజారంజక పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. ఎదురుదోన సచివాలయంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో జరిగిన అభివృద్ధి, అమలు పరిచిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సచివాలయ పరిధిలోని ఎదురుదోన, తిమ్మమ్మమర్రిమాను పంచాయతీల్లో సుమారు రూ.22 కోట్లతో వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని గృహసారథులకు సూచించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటి రాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, సర్పంచులు నాగమునీశ్వర నాయుడు, విష్ణుమూర్తి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, గ్రామ కన్వీనర్లు కృష్ణారెడ్డి, సాంబ, బీసీ సెల్ కన్వీనర్ ఆదెప్ప నాయుడు, డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, తిరుమల నాయుడు, కేశవ, ప్రకాష్, వెంకటరామిరెడ్డి, రంగారెడ్డి, అంజినప్ప నాయుడు, విజయారెడ్డి పాల్గొన్నారు.

తనకల్లు: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. బొంతలపల్లి సచివాలయ పరిధిలోనే గత నాలుగున్నరేళ్లలో రూ.19.46 కోట్లు ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో సీఈసీ సభ్యుడు జక్కల ఆదిశేషు, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులునాయుడు, సుకుమార్‌రెడ్డి, సుధాకర్ ఆచారి, నరసింహులు పాల్గొన్నారు.

తలుపుల: పథకాలు పారదర్శకంగా అందాలంటే మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి అన్నారు. కుర్లి గ్రామంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కుర్లి శివారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, మాజీ సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు, అగ్రిబోర్డు చైర్మన్ చెన్నక్రిష్టారెడ్డి, రామాంజనేయులు శెట్టి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కదిరి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కే.బ్రాహ్మణపల్లి సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికీ వివరంగా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: సీఎం జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని ఎమ్మెల్యే సిద్దారెడ్డి కొనియాడారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని అడపాల వీధి-1 వార్డు సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, నాయకులు పరికి సాధిక్ బాషా, ప్రణీత్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, నౌషాద్, మురళి, కౌన్సిలర్లు రంగారెడ్డి, ఖాశీం, రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని మలమీదపల్లి సచివాయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గృహసారథులు, వలంటీర్లు కలిసి ఇంటింటా తిరిగి వివరించాలన్నారు. ఎంపీడీఓ రామానాయక్, ఎంపీపీ తాతం జగన్మోహన్, వైస్ ఎంపీపీ భారతిప్రతాపరెడ్డి, స్థానిక నాయకులు చలపతి, ప్రతాపరెడ్డి, అమానుల్లా, శివారెడ్డి, జయప్ప, డ్రైవర్‌రమణ, సర్పంచ్‌లు రహంతుల్లా, రవీంద్రనాయక్, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి, జడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, బీసీ కన్వీనర్ జక్కల లక్ష్మీనరసింహగౌడ్, లోకేశ్వరరెడి పాల్గొన్నారు.

నల్లచెరువు: జగనన్న ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రతి గడపకూ తీసుకెళ్దామని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. (జోగన్నపేట) అల్లుగుండు గ్రామాల సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడతూ.. ఎన్నికల సమయంలో మాయమాటలతో చంద్రబాబు మళ్లీ మీ ముదుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ప్రజలే బాబుకు బుద్ధి చెప్పాలని కోరారు. ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ హైదర్‌వలి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సొసైటీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, డీలర్ రామ్మోహన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మహేశ్వర, ఖాజా, బాస్కర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, రహంతుల్లా పాల్గొన్నారు.

ఓడీచెరువు: కొండకమర్ల సచివాలయం-1 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ.. హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ బాషా, ఓడీచెరువు సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, ఎంపీటీసీ గంగులమ్మ, కో-ఆప్షన్ నిస్సార్, సచివాలయ కన్వీనర్ వెంకటనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం గంగిరెడ్డిపల్లి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, సర్పంచ్ కామాక్షమ్మ, మండల కన్వీనర్ నరసారెడ్డి, ఈఓఆర్డీ అశోక్ కుమార్ రెడ్డి, ఆదెప్ప, శంకరరెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం: సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూర్చామని చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. పట్టణంలోని 6వ వార్డులో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కౌన్సిలర్లు బ్రహ్మయ్య, చింతా మారుతిప్రసాద్, లోకేష్, పట్టణ సచివాలయాల కన్వీనర్ సాయికుమార్, పట్టణాధ్యక్షుడు ప్రకాష్, చాంద్‌బాషా, అంజి, పెద్దన్న, శంకర్ పాల్గొన్నారు.

తాడిమర్రి: దాడితోట-2 సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సింగిల్ విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్-2 మాధవరెడ్డి పాల్గొన్నారు.



చెన్నేకొత్తపల్లి మండలంలో..

ముదిగుబ్బ: ఏబీపల్లి తండాలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ ఆదినారాయణ, మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్ మాలగుండ్ల భాస్కర్, సర్పంచ్ కుళ్లాయప్ప, ఎంపీటీసీ తిరుపాలమ్మ, సేవేనాయక్ పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని గొట్లూరులో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ రమాదేవి, సర్పంచ్ నరసమ్మ, జేసీఎస్ ధర్మవరం మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామయ్య, ధర్మవరం రూరల్ మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరామిరెడ్డి, మండల కన్వీనర్ నర్సిరెడ్డి, ఎంపీటీసీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



తాడిమర్రి మండలం దాడితోటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



ధర్మవరం మండలం గొట్లూరులో పథకాలపై అవగాహన కల్పిస్తున్న ప్రజాప్రతినిధులు



ముదిగుబ్బ మండలం ఏబీపల్లి తండాలో మాట్లాడుతున్న ఎంపీపీ ఆదినారాయణ

ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

బత్తలపల్లి: మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో సర్పంచ్ చెడిపోతుల గోపాల్ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీలో డీబీటీ కింద రూ.17,04,74,818, నాన్ డీబీటీ కింద రూ.5,40,34,725 మొత్తం రూ.22,45,09,543 లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిమనోహర్, కార్యదర్శి నారాయణ, వీఆర్‌ఓ ప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, ముష్టూరు నరసింహారెడ్డి, సచివాలయల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కాశప్ప, ఉప సర్పంచు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు చిట్టిబాల శ్రీనివాసరెడ్డి, ఆనందరెడ్డి, బాలోబిరెడ్డి, పీసీ రెడ్డి, ప్రతాప్, ఈశ్వరయ్య, బత్తిని బొబ్బిలి, పింగాలి బత్తిని, రవి, బొగ్గు రవి, చిన్న కాటమయ్య, శివయ్య, దాసరి నాగేంద్ర, బండి నాగభూషణ, ముసలప్ప పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

ధర్మవరం: పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను శుక్రవారం వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బాలిరెడ్డి పరిశీలించారు. రోడ్లు నాణ్యతగా వేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

గడ్డివామికి నిప్పు

నల్లమాడ: సింగినేయకుంట వద్ద శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు వరిగడ్డి వామికి నిప్పు పెట్టడంతో పశుగ్రాసం పూర్తిగా కాలిపోయిందని రైతు జి.నరసింహులు ఆవేదన వ్యక్తం చేశాడు. రూ.20 వేల నష్టం వాటిల్లినట్లు తెలిపాడు.

నిత్యావసరాల పంపిణీ

నల్లచెరువు: అల్లుగుండు గ్రామం జాతీయ రహదారి పక్కన ఉన్న పాత బస్ షెల్టర్‌లో వృద్ధ దంపతులు వెంకటరమణ, రామక్క తల దాచుకుంటున్నారు. విషయం తెలుసుకున్న డాక్టర్ లలిత్ చంద్రా టీం సభ్యుడు సానే అమర్‌నాథ్‌రెడ్డి శుక్రవారం రూ.13 వేలు విలువైన నిత్యావసరాలు, రూ.2 వేల నగదును వృద్ధులకు అందజేశారు.

అన్నదానానికి విరాళం

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలో అయ్యప్ప మాలధారుల అన్నదాన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్ శుక్రవారం రూ.10 వేలు అందజేశారు.

పరామర్శ

కదిరి అర్బన్: మండల పరిధిలోని కాలేపల్లిలో మున్సిపల్ వాటర్‌మెన్ సమివుల్లా తల్లి ఫాతిమా (60) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఫాతిమా మృతదేహానికి నివాళులు అర్పించారు. అలాగే దిగువ చెర్లోపల్లిలో వైఎస్సార్‌సీపీ బూత్ మెంబర్ జయచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

అమడగూరు: మండలంలోని పత్రవాండ్లపల్లి గ్రామ సమీపంలో 960 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బలరామయ్య పేర్కొన్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు గ్రామ శివారులో పోలీసులు తనిఖీలు చేపట్టారు. మహమ్మదాబాద్‌కు చెందిన రాజు ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు. వాహనాన్ని సీజ్ చేసి, అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి ముద్దాయిని కోర్టులో హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జమేదారు సుధాకర్, విజయ్ భాస్కర్, చంద్రహాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా కాటమయ్య స్వామి గ్రామోత్సవం

బత్తలపల్లి: మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం కాటమయ్య స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా కాటమయ్య స్వామిని వీధుల్లో ఊరేగించారు. అనంతరం కేకే అగ్రహారం గ్రామానికి తరలివెళ్లారు. అక్కడ కూడా గ్రామోత్సవం నిర్వహిస్తామని భక్తులు తెలిపారు.

శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలి

బత్తలపల్లి: మండల కేంద్రంలో శ్మశాన వాటిక స్థలం రాత్రికి రాత్రే కబ్జాకు గురైందని సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్ ఆరోపించారు. శుక్రవారం శ్మశాన వాటిక స్థలాన్ని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కుళ్లాయప్పతో కలిసి పరిశీలించారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. రెవెన్యూ అధికారులు ఓ వైపు శ్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించి స్వాధీనం చేస్తామని చెబుతున్నా.. మరో ప్రక్క కబ్జా చేస్తున్న వారికి సహకరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి కబ్జాకు సహకరించిన అధికారులను సస్పెండ్ చేసి, శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.

సులభ పద్ధతిలో విద్యాబోధన చేయండి

బత్తలపల్లి: విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్యాబోధన చేయాలని ఎంఈఓ సుధాకర్ నాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండలంలోని తంబాపురం ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులు, విద్యార్థుల వర్క్‌బుక్కులను పరిశీలించారు. ఎస్ఏ-1 సిలబస్‌పై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు.

హెచ్ఐవీపై అవగాహన

కదిరి టౌన్: పట్టణంలోని వీవర్స్ కాలనీ హైస్కూల్‌లో శుక్రవారం హెచ్‌ఐవీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, జన జాగతి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. లైంగిక సంబంధాలు, కలుషిత సూదులు సిరంజీలు, కలుషిత రక్త మార్పిడి, హెచ్‌ఐవీ సోకిన తల్లి నుంచి బిడ్డకు వ్యాధి వ్యాపిస్తుందని ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు,ఎఎన్‌ఎమ్ అనసూయ, నీరజ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ

కదిరి అర్బన్: స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు శుక్రవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుల్‌రెడ్డి, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలం మాట్లాడుతూ.. విద్యార్థులకు ట్యాబ్‌లను జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐఈడీఎస్ఎస్ ఉపాధ్యాయులు రామానాయక్, షకీలా, ఐఈఆర్‌టీ సౌజన్య, అన్వేష్ పాల్గొన్నారు.

పిడుగుపాటుతో భయాందోళన



పిడుగు పడడంతో చీలిన చెట్టు

ముదిగుబ్బ: ముదిగుబ్బలో శుక్రవారం రాత్రి పిడుగు పాటుకు పెద్ద శబ్దం వచ్చింది. సాయినగర్‌లోని ఓ చెట్టుపై పిడుగు పడటంతో అది రెండుగా చీలింది. ఈ ఘటనలో ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సాయంత్రం నుంచి ఉరుములు, మెరుపులు వస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

మహాధర్నా జయప్రదం చేయండి

తాడిమర్రి: ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరగనున్న కార్మిక, రైతు మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన తాడిమర్రిలో రైతు సంఘం నాయకులతో కలిసి మహాధర్నా కరపత్రాలను పంపిణీ చేశారు.

కదిరి టౌన్: కార్మిక, రైతు మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీడీ, సిగార్ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ ఓబులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కంచుకోట జౌకుపాళ్యం వీధిలో కరపత్రాలు పంచుతూ బీడీ కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు.

ప్రతి గ్రామానికీ తారురోడ్డు సౌకర్యం



ఎర్రబల్లి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు: గత నాలుగున్నరేళ్లలో దాదాపు ప్రతి గ్రామానికి తారురోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎర్రబల్లి నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు రూ.1.22 కోట్లతో 2.5 కిలోమీటర్లు నిర్మించిన తారురోడ్డును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి అని బలంగా నమ్మిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగిస్తుండటం అభినందనీయమని వివరించారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో భాగంగా ప్రభుత్వం ప్రతి సచివాలయానికి ప్రత్యేకంగా రూ.20 లక్షల చొప్పున నిధులను కేటాయించి మౌలిక సదుపాయాలను కల్పిస్తోందన్నారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు సైతం చక్కటి రోడ్లను వేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ శైలజ, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు అమూల్యనాథ్ రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, దేశాయి గణేష్‌రెడ్డి, శివశంకర్, నీలకంఠారెడ్డి, నారాయణ స్వామి, రమణారెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమను కాపాడుకుందాం




ఐక్యత చాటుతున్న చేనేత సంఘం నాయకులు

ధర్మవరం అర్బన్: చేనేత పరిశ్రమను ఐకమత్యంగా రక్షించుకోవాలని ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బండారు ఆనంద్‌ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు శివప్రసాద్ తెలిపారు. పట్టణంలోని శమీ నారాయణస్వామి ఆలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేనేత పరిశ్రమను నమ్ముకుని అన్ని కులాల వారు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం చేనేత పరిశ్రమ కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందన్నారు. శనివారం అనంతపురం, సత్యసాయి జిల్లాల నుంచి 21 కులాలకు చెందిన చేనేత నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని వెల్లడించారు. చేనేత సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు. చేనేత వ్యాపారులపై విజయవాడ సిల్క్ షాపు యజమానులు దాడులు చేయడం హేయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చేనేతలు ఐకమత్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, పట్టుచీరల వ్యాపార సంఘం అధ్యక్షుడు గిర్రాజు రవి, గౌరవాధ్యక్షుడు పోలా వెంకటనారాయణ, గిర్రాజు నగేష్, శశి, నాగరాజు, గడ్డం పార్థసారధి, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, జక్కా చిన్న శింగరయ్య పాల్గొన్నారు.

రేపు కార్తీక వన భోజనాలు

ధర్మవరం అర్బన్: కార్తీక మాసంలో నిర్వహించే వనభోజన మహోత్సవానికి ప్రజలు తరలిరావాలని శ్రీ ఆదిగురు ఉచిత యోగా కేంద్రం గురువు గొర్ల నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీన నాగలూరు గ్రామం వద్ద ఉన్న తోటలో కార్తీక వనభోజనాలు ఉంటాయన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

పరామర్శ



చంద్రాయుడి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం సిద్దరాంపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ బీసీ నాయకుడు చంద్రాయుడు (55) గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. కొంత ఆర్థికసాయం చేసి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న లింగప్పగారిపల్లికి చెందిన వెంకటస్వామిని పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమణయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్ప, సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేశ్ పాల్గొన్నారు.

ఓడీచెరువు: మండల పరిధిలోని తంగేడుకుంట పంచాయతీ బుచ్చిరాజు పల్లికి చెందిన మాయకుంట్ల శ్రీనివాసులు తల్లి లక్ష్మీదేవమ్మ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం లక్ష్మీదేవమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ భాషా, సర్పంచ్ అబిదాబీ, ఎంపీటీసీ రమణయ్య, కండక్టర్ జయసింహ, ఓబుళ రెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అమడగూరు: అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు మండల వ్యాప్తంగా ఇటీవల చేపట్టిన పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాల్లో సమస్యలను గుర్తిస్తే పరిష్కరిస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మునెప్ప, తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

ధర్మవరం అర్బన్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26వ తేదీన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తామని ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సూర్యప్రకాష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ హైస్కూల్‌లో ఉదయం 10 గంటల నుంచి పోటీలు జరుగుతాయన్నారు. అంబేడ్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అంశంపై వ్యాసరచన, సేవ్ గర్ల్ చైల్డ్ అంశంపై చిత్రలేఖన పోటీలు ఉంటాయన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. వివరాలకు 9030944717 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ధర్మవరం డివిజన్
9912220727, 9912220726, 9010593486